# Honoring the Legacy of Lion Dr. Vijay Kumar

A condolence meeting was held on 30th November 2024 at 3:30 PM at Lions Bhavan, Secunderabad, to pay respects and share fond memories of beloved Lion Dr. Arigapudi Vijay Kumar.



















హైదరాబాద్, (ధ్వని న్యూస్): లయన్ డాక్టర్ అరికపూడి విజయకుమార్ గారికి లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320ఎ గవర్నర్, మాజీ గవర్నర్లు లయన్స్ భవన్ సికింద్రాబాద్‌లో జరిగిన సంతాప సభలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ 320ఎ ప్రస్తుత గవర్నర్ డి. కోటేశ్వరరావు గారు, మాజీ గవర్నర్లు శ్రీయుతులు జి.వెన్నకిషన్ రెడ్డి, ఎన్.ఎన్. మూర్తి, సూరత్ సింగ్ మల్హోత్రా, జూలూరి రఘు, ఎస్. నరేంద్ర రెడ్డి, ఎన్ రాధాకృష్ణ, ఎం.ప్రేమకుమార్, గవర్నర్ ఎం.విజయలక్ష్మిలు మరియు సీనియర్ లయన్స్ డాక్టర్ సాయికుమార్ రెడ్డి, నూలి శ్రీనివాసరావు, వి.ఆర్.కె.నాగరాజు, ఎస్.పవన్‌కుమార్, డాక్టర్ మహేంద్రకుమార్ రెడ్డి, లగిశెట్టి వేణుగోపాల్, డాక్టర్ చంద్రకాంతరావు, డాక్టర్ పద్మజ, బి.సూర్యప్రకాశ్, డాక్టర్ జి.కె.రమణ, సూర్యనారాయణ మొదలగు వారు పాల్గొని నివాళులు అర్పించారు.లయన్ సభ్యులు, సీనియర్ గవర్నర్లు, ప్రస్తుత గవర్నరు, మిగిలిన లయన్ సీనియర్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా లయన్ అరికపూడి విజయకుమార్ గారు లయనిజానికి చేసిన సేవలను, సాంస్కృతిక రంగానికి చేసిన సేవలను, పేద బడుగు వర్గానికి ఇచ్చిన సామాజిక దానాలను వేనోళ్ల కొనియాడారు. సీనియర్ లయన్ యోగా గురు శ్రీ కోటేశ్వరావుగారు ఆది నుండి చివరి వరకు తన మధుర గానాలతో మంచి సంభాషణలతో, విజయకుమార్ గారిని స్మరిస్తూ సంతాప సభను చక్కగా నిర్వహించారు. లయన్స్ అందరూ శ్రీ విజయకుమార్ గారి చిత్రపటానికి పూలతో అభిషేకించి తమ సంతాపాన్ని తెలియపరిచారు.లయన్స్ అందరూ శ్రీ విజయకుమార్, శ్రీమతి కృష్ణకుమారి దంపతుల మంచి తనాన్ని సేవ నిరతిని కొనియాడి గుర్తు చేసుకున్నారు. దంపతులు ఇద్దరూ కారణ జన్ములని, మహానుభావులని కొనియాడారు.

# Honoring the Legacy of Lion Dr. Vijay Kumar










The meeting was a heartfelt tribute to his extraordinary contributions and unwavering commitment to serving the community. Fellow members shared fond memories, celebrated his impactful service, and expressed their deep respect and admiration for his leadership and compassion. The event concluded with a collective pledge to uphold his values and continue his vision of selfless service.